క్లుప్తంగా

సుర్బిర్యాల్ విద్యార్థినికి ఇన్నోవేషన్ అవార్డు



పెర్కిట్(ఆర్మూర్) : ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని వి సాయి చరణికి ఇంటింటా ఇన్నోవేషన్ గ్రామస్థాయి అవార్డు సాధించారు. సాయిచరణి రూపొందించిన బ్రిక్స్ లిఫ్టింగ్ విత్అవుట్ కరెంట్ అనే ప్రాజెక్టు టీఎస్ఐసీ గ్రామ స్థాయి అవార్డుకు ఎంపికైంది. ఈనెల 26వ తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సాయి చరణికి సర్పంచ్ సట్లపల్లి సవిత గణేశ్ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థినిని హెచ్ఎం నారాయణ, గైడ్ టీచర్ రఘునాథ్ అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్ పట్టణంలోని పిప్రిరోడ్డులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ బీసీ విద్యార్థులకు 2024–25లో ఐదో తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు గడువును ఈనెల 23 వరకు పెంచినట్లు ప్రిన్సిపాల్ దుర్గారెడ్డి తెలిపారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు రూ. 100 చెల్లించి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఫిబ్రవరి 11 అర్హత పరీక్ష ఉంటుందన్నారు.

క్యాట్ ఒలింపియాడ్ ఫలితాల్లో 'శ్రీచైతన్య' ప్రతిభ



ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో జరిగిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్‌లో సత్తాచాటారని పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు తెలిపారు. 7వ తరగతి బండారి శ్రీధాత్రి, 8వ తరగతి రిషి వర్ధన్ బాస, చిలివేరి రాణేష్ ప్రతిభ కనబర్చి నగదు బహుమతి, బంగారు పతకం, మెరిట్ సర్టిఫికెట్ సాధించారన్నారు. అలాగే వివిధ తరగతులకు చెందిన 30 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్లు గెలుపొందారు. పాఠశాల డీన్ సంతోష్, ఇంఛార్జి రాకేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



బాల్కొండ : ముప్కాల్ మండలం రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రవికుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతీ హిందువుకు గర్వకారణం..



ఆర్మూర్/ఆర్మూర్‌టౌన్ : అయోధ్యలో ఆలయ నిర్మాణంతో పాటు బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన చేయడం ప్రతీ హిందువుకు గర్వకారణమని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. తన స్వగ్రామమైన ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో, ఆర్మూర్ సిద్ధుల గుట్ట రామాలయంలో కుటుంబ సమేతంగా పూజలో, పల్లకీసేవలో పాల్గొన్నారు. పట్టణంలోని సోమవారం రాత్రి పట్టణ ఆర్యవైశ్య సంఘం, బజరంగ్‌దల్ ఆధ్వర్యంలో జైత్రయాత్రను నిర్వహించారు. జైత్రయాత్ర కన్యక పరమేశ్వరి ఆలయం నుంచి అంబేడ్కర్ చౌరస్తా మీదుగా కొనసాగింది. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. బీజేపీ ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పలేపు రాజు, ఆలూర్ మండల అధ్యక్షుడు గిరీష్, లతాపీర్‌సింగ్ పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్ల ఆవిష్కరణ

రుద్రూర్ : మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం ఎంఈవో శాంతకుమారి సమక్షంలో తపస్ క్యాలెండర్లు అవిష్కరించారు. కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు శ్రీనివాస్, రాంసింగ్, కేజీబీవీ ప్రత్యేకాధికారి శ్యామల తపస్ రాష్ట్ర కర్నె శంకర్, ఉపేందర్‌రెడ్డి ఉన్నారు.

ట్రాన్స్‌కో ఆఫీస్‌లో..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని డివిజన్ ట్రాన్స్‌కో ఆఫీస్‌లో సోమవారం 327 యూనియన్ నాయకులు డీఈఈ హరిచంద్, ఏడీఈలు రాజేశ్వర్‌కు, శ్రీధర్‌ను కలిసి యూనియన్‌కు సంబంధించిన డైరీ, క్యాలెండర్‌ను అందజేశారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

కమ్మర్‌పల్లి : కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్‌లో సోమవారం వికసిత్ భారత సంకల్పయాత్ర నిర్వహించారు. తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీవో సదాశివ్, ఆర్ఐ ఉన్నారు.



రెంజల్ రామాలయంలో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న మహిళలు



నవీపేటలోని శ్రీ భక్త మార్కండేయ మందిరం ఆవరణలో..



ఎడపల్లిలోని రాణాకలాన్‌లో..



వర్ని జాకోరా రామాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం

జగమంతా రామనామమే..



బోధన్ శక్కర్‌నగర్ రామాలయంలో డిజిటల్ స్క్రీన్‌పై అయోధ్య ఘట్టాన్ని వీక్షిస్తున్న భక్తులు



మోస్రా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



చందూర్ రామాలయంలో మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ పూజలు



కమ్మర్‌పల్లిలో సీతారాముల ఉత్సవ విగ్రహాలను శోభాయాత్రగా తీసుకెళ్తున్న భక్తులు



ఏర్గట్ల మండలంలోని గుమ్మిర్యాల్‌లో కరసేవకులను సన్మానిస్తున్న గ్రామస్తులు

అయోధ్యలో సోమవారం బాలరాముడి ప్రాణప్రతిష్ఠ గావించిన సందర్భంగా నియోజకవర్గాల్లో సంబురాలు నిర్వహించారు. రామాంజనేయ ఆలయాల్లో డిజిటల్ స్క్రీన్లపై ఈ ఘట్టాన్ని ప్రదర్శించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానాలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



బాల్కొండ మండల కేంద్రంలో ఎల్ఈడీ స్క్రీన్‌పై అయోధ్య బాలరాముని ప్రతిష్ఠను వీక్షిస్తున్న భక్తులు



మామిడిపల్లిలో ఉత్సవ విగ్రహాలతో ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి



ఆర్మూర్‌లో కరసేవకుడికి సన్మానం



డొంకేశ్వర్ రామాలయంలో పూజలు చేస్తున్న గ్రామస్తులు



నవనాథ సిద్ధులగుట్టపై ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి, కరసేవకుల పూజలు



మాదాపూర్ రామాలయంలో అన్నదానం



కరసేవలో పాల్గొన్న వారిని సన్మానించిన ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



రుద్రూర్‌లోని ప్రధాన వీధుల్లో బైక్ ర్యాలీ



ఆలూర్‌లో శ్రీరాముడి చిత్రపటంతో ఊరేగింపు



సాలూరలోని హనుమాన్ ఆలయంలో పూజలు



నందిపేట రాజ్‌నగర్‌లో యజ్ఞం చేస్తున్న భక్తులు



ఆర్మూర్‌లోని రాంనగర్ ఆలయంలో..



మోతె విజ్ఞాన్ స్కూల్‌లో శ్రీరాం ఆకారంలో విద్యార్థులు



లోటస్ విద్యార్థులు..



బోధన్‌లో హనుమత్ సమేత సీతారామలక్ష్మణుల వేషధారణలో చిన్నారులు



బాల్కొండ మండల కేంద్రంలో..



రెంజర్లలో..



జెంటిల్‌కిడ్స్ పాఠశాలలో శ్రీరామ వేషధారణలో విద్యార్థులు



బోధన్‌లో చిన్నారుల రథయాత్ర



చేపూర్ క్షత్రియ పాఠశాలలో సీతారాముల వేషధారణలో విద్యార్థులు



ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సురేశ్‌బాబు ఆధ్వర్యంలో బందోబస్తు

అయోధ్య ఉత్సవాల్లో మంగిరాములు మహరాజ్



నందిపేట్ (ఆర్మూర్) : అయోధ్యలోని భవ్య రామ మందిరంలో బలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో సోమవారం నందిపేటలోని శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు బలయోగి మంగి రాములు మహరాజ్ పాల్గొన్నారు. సినీ నటుడు సుమన్‌తో పాటు పలువురు సాధువులతో కలిసి ఈ మహా ఘట్టాన్ని తిలకించారు.

మాక్లూర్ పాస్టర్స్ సంఘం ఎన్నిక

మాక్లూర్ : మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న చర్చిలకు సోమవారం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన పాస్టర్ జయరాజ్, పురుషోత్తం తెలిపారు. ఒడ్యాట్‌పల్లిలోని జీసీ చర్చిలో ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా పాస్టర్ ఎం జోసఫ్, కార్యదర్శిగా ఎస్ జాన్సన్, కోశాధికారిగా ఇశ్రాయ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా వినయ్‌సాగర్, ఉపాధ్యక్షులుగా జాన్, జాయింట్ సెక్రెటరీగా ఎబ్రాహాము, ప్రచార కార్యదర్శులుగా దేవిదాసు, మీకా, మహిళ కార్యదర్శిగా మేరీ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు



మాక్లూర్: మండలంలోని మాణిక్‌బండార్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పురుషోత్తం సోమవారం గాంధీభవనంలో ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ యువనాయకుడు శోభన్ సన్మానించిన వారిలో ఉన్నారు.

నిబంధనలు పాటించాలి



ఆర్మూర్‌టౌన్ : ప్రతి వాహనదారుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఎంవీఐ వెంకటస్వామి పేర్కొన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో రవాణ శాఖ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం ఆర్మూర్ ఎంవీఐ అధికారులు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయణించే వారు సీట్‌బెల్ట్ వేసుకోవాలన్నారు. లైసెన్స్‌లు ఎల్లవేళలా వెంట ఉంచుకోవాలన్నారు. జాతీయరహదారిపై హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి పువ్వు అందించి జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ సిబ్బంది పాల్గొన్నారు.

రాగి ఆకుపై సీతారాముల చిత్రాలు



మోర్తాడ్ : మోర్తాడ్‌కు చెందిన కళాకారుడు మోత్కు రాము రాగి ఆకుపై సీతారాముల ఆకారం వచ్చే విధంగా కటింగ్ చేసి తన భక్తిని చాటుకున్నాడు. సోమవారం రామజన్మ భూమి అయోధ్యలో జరిగిన బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఆకుపై తన కళను ప్రదర్శించాడు.

రైస్‌మిల్‌పై ఫిర్యాదు

రుద్రూర్ : పోతంగల్ మండలం హంగర్గాఫారంలో నివాసగృహం పక్కనే ఉన్న రైస్‌మిల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ రమేశ్‌కు వినతిపత్రం అందచేశారు. రైస్‌మిల్ వల్ల ఇంట్లోకి ఊక పొట్టు రావడంతో అనారోగ్యానికి గురవుతున్నామన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	సైంధవ్(తెలుగు)- 1.00 7.05 10.05 హనుమాన్(తెలుగు) 4.00
స్క్రీన్-2 –	హనుమాన్ (తెలుగు)- 9.00 గుంటూరుకారం 12.20, 3.40, 7.00, 10.20
స్క్రీన్-3 –	హనుమాన్ (తెలుగు)- 9.10, 12.30, 3.50, 7.25, నా సామిరంగ (తెలుగు) 10.45
స్క్రీన్-4 –	నా సామిరంగ (తెలుగు)- 10.20, 1.30, 4.40, 7.50 హనుమాన్ (తెలుగు) - 11.00

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

రుద్రూర్ : కోటగిరి మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలను సోమవారం ఎంపీటీసీ కొట్టం మనోహర్ సందర్శించారు. విద్యార్థులకు ఇస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ ముబీన్ ద్వారా సమస్యలు తెలుసుకున్నారు. కళాశాలకు పక్కా భవన నిర్మాణం కోసం ప్రయత్నిస్తానని ఎంపీటీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు షాహిద్ భాయ్, అఫ్జల్, అబ్బయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

బర్దిపూర్‌లో సొసైటీ గోదాం నిర్మాణానికి భూమిపూజ

బోధన్‌రూరల్(బోధన్) : మండలంలోని పెంటాకాలన్ సొసైటీ పరిధిలో ఉన్న బర్దిపూర్‌లో సొసైటీ గోదాం నిర్మాణానికి సోమవారం సొసైటీ చైర్మన్ రాజారెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. రూ.17లక్షల వ్యయంతో సుమారు 250 మెట్రిక్ టన్నుల నిల్వ ఉండేలా గోదాం నిర్మాణం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సొసైటీ సీఈవో షేక్‌బాబా, సర్పంచ్‌లు రయణ, సాయరెడ్డి, శంకర్, పవన్, ఎంపీటీసీలు సువర్ణ, జయశ్రీ, మాజీ ఎంపీపీ, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, డైరెక్టరులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

బస్టాండ్ ప్రారంభం

వర్ని (చందూర్) : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రయాణ ప్రాంగణాన్ని సోమవారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ సాయిరెడ్డి, సొసైటీ చైర్మన్ అశోక్ బాబు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

కమ్మర్‌పల్లి : కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు సరస్వతి బేటీ పడావ్, బేటీ బచావ్‌పై అవగాహన కల్పించారు. ప్రత్యేకాధికారి గంగామణి టీచర్లు పాల్గొన్నారు.

పెర్కిట్(ఆర్మూర్) : జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఏసీడీపీవో ఆర్ జ్యోతి, సూపర్‌వైజర్ శ్రీధర్, పాఠశాల హెచ్ఎం రవీందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

ఆర్మూర్ : ఆర్మూర్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి మదారి నరేష్ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ప్రకటనలో తెలిపారు.

మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రవేశానికి..

రుద్రూర్ : కోటగిరిలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మహ్మద్ బషీరుద్దీన్ తెలిపారు. వచ్చే నెల 6వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 99490 28733లో సంప్రదించాలన్నారు.

ఉచిత కంటి,దంత వైద్య శిబిరాలు..

వర్ని (చందూర్): మండలంలోని లక్ష్మాపూర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి, దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ సత్యనారాయణ, డాక్టర్ రాజశేఖర్, కంటి డాక్టర్ సతీష్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

బాల్కొండ : ముప్కాల్ మండలం కొత్తపల్లిలో స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని సోమవారం ఎంపీపీ సామ పద్మ, జెడ్పీటీసీ బద్దం నర్సవ్వ ఆవిష్కరించారు. ఎంపీటీసీ వెంకట్‌రాజ్, సర్పంచ్ విష్ణు, ముస్కు భూమేశ్వర్, రమాదేవి తదితరులున్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంనాథ్ : 7997958181
ఆర్మూర్ శివ : 9848956776
బాల్కొండ ప్రశాంత్ : 8919850800
బోధన్ కృష్ణ : 7997958178
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899